**2వ రౌండ్ భారత్-సియెర్రా లియోస్ విదేశీ కార్యాలయ సంప్రదింపులు, న్యూఢిల్లీ (10 మార్చ్, 2025)**

మార్చి 11, 2025

10 మార్చి, 2025 నాడు న్యూఢిల్లీలో విదేశీ కార్యాలయ సంప్రదింపుల (FOC) రెండో రౌండ్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి శ్రీ సేవాలా నాయక్ మూడే, అలాగే సియెర్రా లియోన్ విదేశీ వ్యవహారాల మరియు అంతర్జాతీయ సహకార మంత్రిత్వ శాఖకు చెందిన డైరెక్టర్ జనరల్ శ్రీ అలాన్ సి. ఇ. లోగాన్ అధ్యక్షత వహించారు.

2. FOC వాణిజ్యం, పెట్టుబడులు, ఆరోగ్య సంరక్షణ, మందులు, విద్య మరియు ప్రజల మధ్య మార్పిడులు సహా ఇరు దేశాల ప్రజల మధ్య సత్సంబంధాలతో పాటు, ద్వైపాక్షిక సహకారానికి సంబంధించిన కీలక రంగాల్లో భారత్-సియెర్రా లియోన్ ద్వైపాక్షిక సంబంధాల పూర్తి పరిధిని సమగ్రంగా సమీక్షించడానికి ఇరు పక్షాలకు వీలు కల్పించింది. విభిన్న రంగాల్లో సామర్థ్యాలను పెంపొందించడంలో, అభివృద్ధి భాగస్వామ్యాన్ని మరింత నిర్మించడంలో సియెర్రా లియోన్‌కు తన మద్దతును ఎల్లవేళలా కొనసాగిస్తుందని భారతదేశం హామీ ఇచ్చింది. 'డిజిటల్ పరివర్తన కోసం క్షేత్ర స్థాయిలో అమలు చేసిన విజయవంతమైన డిజిటల్ పరిష్కారాలను పంచుకునే రంగంలో సహకారం' పై (MoU) అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత, ఇండియా స్టాక్‌లో సాధించిన పురోగతిని ఉభయ పక్షాలు సంతృప్తితో గుర్తించాయి, అలాగే ఈ రంగంలో అమలు చేయాల్సిన తదుపరి దశలను గురించి చర్చించాయి. రక్షణ రంగంలో సహకారం, ఇంధన అభివృద్ధి మరియు అభివృద్ధి సహకారం వంటి సమకాలీన ప్రాధాన్యత కలిగిన కీలక రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలను మరింతగా పెంపొందించడానికి, అలాగే విస్తరించడానికి ఇరు పక్షాలు అంగీకరించాయి.

3. సహ-అధ్యక్షులు ప్రాంతీయ, ప్రపంచ ప్రాముఖ్యత గల కీలక అంశాలపై లోతైన చర్చలు జరిపారు మరియు వారి అభిప్రాయాలు, ఆలోచనలను పంచుకున్నారు. ఐక్యరాజ్య సమితి సహా బహుపాక్షిక సంస్థలలో సహకారం గురించి కూడా ఇరు పక్షాలు చర్చించాయి. 2028-29 సంవత్సరానికి గాను

UNSCలో శాశ్వతం-కాని స్థానానికి భారతదేశ అభ్యర్థిత్వం కోసం మద్దతు ఇవ్వడానికి సియెర్రా లియోన్ అంగీకరించింది. అంతే కాకుండా, అంతర్జాతీయ సౌర కూటమి (ISA) ఒప్పందంపై సంతకం చేయడానికి, భారతీయ ఫార్మకోపోయియాని గుర్తించడానికి మరియు గ్లోబల్ బయోఫ్యూయల్స్ కూటమిలో చేరడానికి తన ప్రభుత్వం ఆమోదం పొందే ప్రక్రియను వేగవంతం చేయడానికి సియెర్రా లియోన్ అంగీకరించింది.

4. భారతదేశం, సియెర్రా లియోన్‌ల మధ్య మంచి స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయి. ఇరు దేశాలు క్రమం తప్పకుండా ఒకదానికొకటి సందర్శించాయి. 2020లో ఫ్రీటౌన్‌లో ప్రారంభించిన భారత రెసిడెంట్ మిషన్ ఇరు దేశాల సంబంధాలను బలోపేతం చేయడంలో సహాయపడింది. 2023-24లో భారత్-సియెర్రా లియోన్ ద్వైపాక్షిక వాణిజ్యం US$ 298 డాలర్లు నమోదు చేసింది, ఇది గత దశాబ్దంలో 3 రెట్లు పెరిగింది. సియెర్రా లియోన్, భారతదేశంలో డ్యూటీ-ఫ్రీ టారిఫ్ ప్రిఫరెన్స్ (DFTP) పథకం లబ్ధిదారుగా ఉంది, ఇది భారతదేశానికి ఖనిజాలు, ధాతువులు మరియు ఇతర విలువైన వస్తువుల ఎగుమతులను పెంచడంలో సహాయపడుతుంది. వ్యవసాయం, ఖనిజ అన్వేషణ మరియు ఫార్మాస్యూటికల్స్, డిజిటల్ స్పేస్ మొదలైనటువంటి రంగాల్లో గణనీయమైన సామర్థ్యాన్ని కలిగి ఉంది. భారతీయ కంపెనీలు సియెర్రా లియోన్‌లో క్రమంగా పెట్టుబడులు పెడుతున్నాయి, ఎం/ఎస్ ఓధవ్ ఇటీవల. స్క్రాప్ ఆధారిత స్టీల్ ప్లాంట్‌లో US$ 240 మిలియన్ల పెట్టుబడి పెట్టడం గమనార్హం.

5. FOC సమావేశం స్నేహపూర్వక వాతావరణంలో జరిగింది. పరస్పరం అనుకూలమైన తేదీన ఫ్రీటౌన్‌లో, తదుపరి రౌండ్ విదేశీ కార్యాలయ సంప్రదింపులను నిర్వహించడానికి ఇరు పక్షాలు అంగీకరించాయి.

న్యూ ఢిల్లీ

మార్చి 11, 2025